## ఎస్‌బీఐ రుణగ్రహీతలకు షాక్..
## పెరగనున్న ఈఎంఐల వడ్డీ రేట్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) వినియోగదారులకు షాక్ ఇచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచిన నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచింది. దీంతో ఎంపిక చేసిన కాలపరిమితులకు సంబంధించిన రుణ వడ్డీ రేట్లు పెరగనున్నాయి. ఈ మార్పుల ప్రభావంతో ఆయా వడ్డీ రేట్లకు అనుసంధానమైన ఈఎంఐల రేట్లు పెరగనున్నాయి. ఎస్‌బీఐ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేట్ (ఆర్ఎల్ఎల్ఆర్)లను పెంచింది. ఈబీఎల్ఆర్‌ను 7.90 శాతం నుంచి 8.15 శాతానికి, ఆర్ఎల్ఎల్ఆర్‌ను 7.50 శాతం నుంచి 7.75 శాతానికి పెంచింది. ఈ మార్పులు ప్రధానంగా సంబంధిత బెంచ్‌మార్క్‌లకు అనుసంధానమైన గృహ రుణాలు, ఇతర రుణాలపై ప్రభావం చూపవచ్చు. అయితే ప్రతి రుణగ్రహీత ఈఎంఐ ఒకే విధంగా పెరుగుతుందని చెప్పలేం. రుణ ఒప్పందంలోని నిబంధనలు, వడ్డీ రేటు రీసెట్ సమయం, మిగిలి ఉన్న రుణ మొత్తం, కాలపరిమితి ఆధారంగా వడ్డీ రేట్లు మారతాయి. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)లోనూ ఎస్‌బీఐ మార్పులు చేసింది. అయితే ఓవర్‌నైట్, నెల రోజుల కాలపరిమితుల వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. మూడు నెలల నుంచి మూడేళ్ల వరకు ఎంపిక చేసిన కాలపరిమితులకు వడ్డీ రేట్లను 0.15 శాతం పెంచింది.

APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 148 | అక్టోబర్ 16 శుక్రవారం | 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## సిక్కిం గవర్నర్ నియామకంపై నిరసన..
## అంకిత భండారీ తల్లిదండ్రుల విడుదల

ఉత్తరాఖండ్‌లో హత్యకు గురైన యువతి అంకిత భండారీకి న్యాయం కోసం నిరసన దీక్ష చేపట్టిన ఆమె తల్లిదండ్రులను గురువారం పోలీసులు విడుదల చేశారు. ఇండియా గేట్ వద్ద వారు బుధవారం నిరసనకు దిగారు. 2022లో 19 ఏళ్ల అంకిత భండారీ హత్యకు గురైంది. ఓ రిసార్ట్‌లో రిసెప్షనిస్ట్‌గా చేసిన ఆమెను హత్య చేశారు. ఆరు రోజుల తరువాత స్థానికంగా ఉన్న ఓ నాలాలో ఆమె మృతదేహం లభించింది. బుధవారం నిరసనకు దిగిన అంకిత తండ్రి వీరేంద్ర భండారీ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. తమ కూతురి హత్య కేసులో సీబీఐ దర్యాప్తు పూర్తయ్యే వరకూ గవర్నర్‌గా గౌతమ్ నియామకాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్స్‌కు కేంద్రం ఒప్పుకోకపోతే దేశవ్యాప్త నిరసనలు ప్రారంభం అవుతాయని అన్నారు. నిరసన చేపట్టిన అంకిత తల్లిదండ్రులకు కాంగ్రెస్ నేతలు, ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మద్దతు తెలిపారు. గవర్నర్ నియామకాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హీ వంటి నేతలు కూడా వారికి అండగా నిలిచారు.

# రాష్ట్రపతి డిజిటల్ పేమెంట్.. సరస్ మేళాలో ద్రౌపది ముర్ము

సామాన్యుల నుంచి సంపన్నుల వరకు.. చిల్లర వ్యాపారి నుంచి పెద్ద పెద్ద మాల్స్ వరకు.. నేడు దేశంలో ఎక్కడ చూసినా 'యూపీఐ పేమెంట్లు' సర్వసాధారణమైపోయాయి. రూపాయి బిళ్ల అవసరం లేకుండా కేవలం ఒకే ఒక్క క్యూఆర్ కోడ్ స్కాన్ తో క్షణాల్లో చెల్లింపులు చేసే సాంకేతికత ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగమైంది. డిజిటల్ విప్లవంలో దేశ ప్రథమ పౌరురాలే స్వయంగా భాగస్వామ్యం కావడం విశేష ఆకర్షణగా నిలిచింది. విజయవాడలో జరుగుతున్న 'సరస్ మేళా'ను సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అక్కడ ఒక స్టాల్‌లో చీర కొనుగోలు చేసి, తన మొబైల్ ద్వారా యూపీఐ పద్ధతిలో నగదు చెల్లించి అందరినీ ఆశ్చర్యపరిచారు. విజయవాడ వేదికగా జరుగుతున్న జాతీయ సరస్ మేళా ప్రదర్శనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఆమె ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి హస్తకళలు, చేనేత వస్త్రాల ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒక స్టాల్‌లో తనకు నచ్చిన చీరను కొనుగోలు చేశారు. బిల్లు చెల్లించే సమయానికి తన మొబైల్ ఫోన్ తీసి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేశారు. యూపీఐ ద్వారా క్షణాల్లో చెల్లింపులను పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. దేశ సర్వోన్నత పీఠంలో ఉన్న రాష్ట్రపతి స్వయంగా డిజిటల్ పేమెంట్ చేయడం డిజిటల్ ఇండియా సాధిస్తున్న విజయానికి నిలువెత్తు నిదర్శనంగా చెబుతున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆర్బీఐ కలసి 2016 ఏప్రిల్ 11న యూపీఐ వ్యవస్థను ప్రారంభించాయి. కేవలం కొన్ని బ్యాంకులతో ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫామ్ నేడు దేశ ఆర్థిక వ్యవస్థనే మార్చివేసిందని అంటున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరిగే మొత్తం డిజిటల్ రియల్-టైమ్ లావాదేవీలలో దాదాపు 50% వాటా మన దేశానిదే కావడం విశేషంగా చెబుతున్నారు. ప్రతి నెలా వందల కోట్ల లావాదేవీలు యూపీఐ ద్వారా జరుగుతున్నాయి. చిన్న వ్యాపారులు, కూరగాయలు అమ్ముకునేవారు నుంచి పెద్ద వ్యాపారాల వరకు ప్రతి లావాదేవీ డిజిటల్ రూపంలోనే సాగుతోంది. యూపీఐ సాంకేతికత ఇక్కడితో ఆగడం లేదు. రాబోయే రోజుల్లో ఇది మరింత సంచలనాత్మక మార్పులు తేనుందని చెబుతున్నారు. ఏఐ ఆధారిత వాయిస్ కమాండ్ల ద్వారా మాటలతోనే సులువుగా చెల్లింపులు చేసే సదుపాయం రాబోతోందని నిపుణులు చెబుతున్నారు. సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్, శ్రీలంక వంటి అనేక దేశాల్లో ఇప్పటికే యూపీఐ అందుబాటులోకి రాగా,




భవిష్యత్తులో ప్రపంచమంతటా భారతీయులు కరెన్సీ మార్పిడి లేకుండా నేరుగా చెల్లింపులు చేయవచ్చు. అలాగే ఇంటర్నెట్ లేని మారుమూల ప్రాంతాల్లోనూ ఫీచర్ ఫోన్ల ద్వారా నేరుగా లావాదేవీలు జరిపేలా సాంకేతికత విస్తరిస్తోంది. విజయవాడ మేళాలో రాష్ట్రపతి డిజిటల్ చెల్లింపు చేయడం నుంచి గ్రామీణ మహిళలు క్యూఆర్ కోడ్ స్కానర్లు వాడడం వరకు.. భారత్ ఎంత వేగంగా డిజిటల్ వైపు అడుగులు వేస్తోందో స్పష్టమవుతోంది. ఆర్థిక పారదర్శకతకు, సులువైన జీవనానికి యూపీఐ వేసిన బాట భవిష్యత్తులో భారత్‌ను మరింత బలమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మార్చుతుందని అంటున్నారు.

# వైసీపీకి ఇష్టం లేని మాట ఏకగ్రీవం !




అవును. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ ఏకగ్రీవం అసలే వద్దు అంటోంది. ఆ మాట ఎక్కడ ఏ కోశానా ఏ మారు మూల పంచాయతీ వార్డు మెంబర్ ఎన్నికల్లో సైతం వినిపించకూడదు అని గట్టి పట్టుదలతో ఉంది. ఏం చేస్తారో తెలియదు, ఎలాంటి వ్యూహాలు పన్నుతారో కూడా తెలియదు, వైసీపీ అభ్యర్థులు అన్ని చోట్లా పోటీ చేసి తీరాల్సిందే అంటూ వైసీపీ అధినాయకత్వం పార్టీ నేతలకు పూర్తి స్థాయిలో ఆదేశాలు జారీ చేసింది. డూ ఆర్ డై అన్న తీరున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోరాడాలని సూచించింది. బుధవారం స్థానిక ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో వైసీపీ పూర్తి స్థాయిలో అప్రమత్తం అయింది అని అంటున్నారు. దాంతో ఏకగ్రీవాలు లేకుండా ప్రతీ చోటా వైసీపీ జెండా ఎగిరి తీరాల్సిందే అని స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించింది అని అంటున్నారు. పార్టీ నాయకులకు అభ్యర్థులకు ఈ విషయంలో వైసీపీ హైకమాండ్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని కూడా భరోసా ఇచ్చింది. మొత్తం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకూ పార్టీ నేతలు అంతా అలెర్ట్ గా ఉండాలని వైసీపీ అధినాయకత్వం సూచించింది. నామినేషన్ల ఘట్టం నుంచి పోలింగ్ వరకూ అలాగే కౌంటింగ్ దాకా పార్టీ నాయకులు అంతా వేయి కళ్లతో పరిశీలించాలని సూచించింది. పార్టీ నాయకులు కూడా అభ్యర్థులకు మద్దతుగా ఉంటూ పార్టీ విజయావకాశాలను పూర్తి స్థాయిలో పెంచాలని కోరింది. అలాగే అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారిలో ఆత్మ స్థైర్యం నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైసీపీ అధినేత జగన్ కోరారు. ఎన్నికల షెడ్యూల్ ని చూసిన వైసీపీ హైకమాండ్ సమయం తక్కువగా ఉందని అభిప్రాయపడుతోంది. దీని వల్ల వ్యూహాత్మకంగా అంతా వ్యవహరించాలని జగన్ కోరారు. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి, డాక్యుమెంటేషన్, నామినేషన్లు, ప్రచార సన్నాహాలు అన్నీ కూడా పూర్తి కో ఆర్డినేషన్ తో ఏకకాలంలో జరగాలని ఆయన అన్నారు. రాబోయే 15 నుంచి 20 రోజుల పాటు పరిశీలకులు నిరంతరం అభ్యర్థులకు అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే అభ్యర్థులను న్యాయ, మీడియా, డిజిటల్, సంస్థాగత బృందాలతో అనుసంధానించాలని అన్నారు. అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు, బకాయిలు లేని ధృవీకరణ పత్రాలు ఇతర తప్పనిసరి పత్రాల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఒకవేళ ఏవైనా జాప్యాలు జరిగితే అవసరమైన చోట న్యాయపరమైన జోక్యం కోసం కేంద్ర కార్యాలయానికి నివేదించాలని జగన్ సూచించారు. ఇక సమయం చాలా తక్కువగా ఉంది కాబట్టి చివరి నిముషం వరకూ ఆగకుండా వైసీపీ అభ్యర్థులు త్వరగా నామినేషన్లు దాఖలు చేయాలని జగన్ కోరారు. ఇక ఏవైనా ఆటంకాలు, పోలీసుల జోక్యం లేదా పరిపాలనాపరమైన అవకతవకలను వీడియో సాక్ష్యాల ద్వారా నమోదు చేయాలని సూచించారు. వైసీపీకి చెందిన ఎన్నికల పరిశీలకులు ప్రచార కార్యకలాపాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, సీసీటీవీ కవరేజ్, కౌంటింగ్ కేంద్రాలు ఇతర ఎన్నికల సంబంధిత ఏర్పాట్లను కూడా పర్యవేక్షించాలని అన్నారు. క్షేత్రస్థాయి బృందాలను పార్లమెంట్ పరిశీలకులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు కేంద్ర కార్యాలయంతో అనుసంధానించే రోజువారీ నివేదన యంత్రాంగం పార్టీకి ఉంటుందని చెప్పారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అంతటా పరిశీలకుల క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యల పరిష్కారం, సమన్వయంతో పాటు అభ్యర్థులకు అందించే మద్దతు ఆధారంగా వారిని అంచనా వేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. వైసీపీ విషయానికి వస్తే ఆనాడు అంటే 2021లో ఏకగ్రీవాలు చేయాల్సిందే అన్న వైఖరిని ప్రదర్శించింది అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు మాత్రం అసలు ఏకగ్రీవం అన్న పదం వినిపించకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. పోటీకి దిగాల్సిందే సత్తా చూపించాల్సిందే అని అంటోంది. మరి వైసీపీ అధినాయకత్వం వేడి ఒత్తిడి దిగువ స్థాయి క్యాడర్ ఏ మేరకు ఒంటబట్టించుకుంటుంది. గ్రౌండ్ లో ఏ మేరకు ఫైట్ ఇస్తుంది అన్నది రానున్న రోజులలో తెలియనుంది.

# తెలుగు రాష్ట్రాల నుంచి ఆ ఇద్దరే గవర్నర్లు !



బీజేపీ నాయకత్వంలోని కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు గవర్నర్ల విషయంలో ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ వస్తోంది. అలా చూస్తే తెలంగాణాలో విద్యా సాగర్ రావును మహారాష్ట్ర తమిళనాడు గవర్నర్ గా పనిచేసే చాన్స్ ఇచ్చింది. హిమాచల్ ప్రదేశ్ హర్యానా రాష్ట్రాలకు బండారు దత్తాత్రేయ గవర్నర్ గా పనిచేశారు. అదే విధంగా తెలంగాణకు చెందిన సీనియర్ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి ప్రస్తుతం త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక ఏపీకి చెందిన సీనియర్ నాయకుడు బీజేపీ దిగ్గజ నేత ఎం వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి అయ్యారు. అదే ఏపీ నుంచి విశాఖకు చెందిన కంభంపాటి హరిబాబు మిజోరాం , ఒడిషా రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేశారు. తాజాగా ఆరుగురు కొత్త గవర్నర్ల నియామకం తరువాత ఒడిషాకు హరిబాబు స్థానంలో బ్రజ్ మోహన్ రామ్ నియమితులయ్యారు. దాంతో గత అయిదేళ్ళుగా పనిచేస్తున్న హరిబాబు పదవీ విరమణ చేయాల్సి వచ్చింది. ఇక చూస్తే ఎంతో మంది గవర్నర్లు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పనిచేస్తూ వచ్చారు. 2014 నుంచి 2026 మధ్యలో మోడీ ప్రభుత్వ హయంలో చూస్తే చాలా మందికి గవర్నర్లుగా అవకాశం దక్కింది. అయితే ప్రస్తుతం ఏపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా ఉన్నారు. అలాగే ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్ గా ఉన్నారు. ఈ ఇద్దరే రాజ్ భవన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. టీడీపీ నుంచి కొందరు నేతలు గవర్నర్లుగా చాన్స్ కోసం చూస్తున్నారు. అలాగే బీజేపీ నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో పలువురి పేర్లు రేసులో ఉన్నాయి. కానీ బీజేపీ మాత్రం ఎవరికీ చాన్స్ అయితే ఇవ్వలేదు. దాంతో గతంతో పోలిస్తే తెలుగు రాష్ట్రాలకు గవర్నర్లు గా అవకాశాలు తగ్గిపోయాయని అంటున్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితులు పరిణామాల నేపథ్యంలో రాజ్ భవన్లు అత్యంత కీలకంగా మారుతున్నాయి. అంతే కాదు గవర్నర్ల పాత్ర కూడా అతి ముఖ్యమైనదిగా ఉంటోంది. ఆ మధ్య చూస్తే తమిళనాడులో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు విషయంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ఎలా వ్యవహరించారో అంతా చూశారు. నంబర్ గేమ్ గా మారిన తమిళ ముఖ్యమంత్రి పీఠం విషయంలో పక్కాగా లెక్కలు అన్నీ చూసుకుని మరీ విజయ్ ని ఆహ్వానించారు. ఈ సమయంలో ఎటువంటి విమర్శలు వచ్చినా కూడా రాజ్ భవన్ నిబంధనలను పాటించింది అని గుర్తు చేస్తున్నారు. అలాగే జాతీయ గీతాల ఆలాపన విషయంలో కూడా గవర్నర్లు ప్రభుత్వానికి సూచనలు చేస్తూ వస్తున్న సందర్భాన్ని చూశారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లకు గవర్నర్లుగా చేసిన మాజీ బీజేపీ నేతలు గట్టిగా ఉంటూ ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను ఒకటికి పది సార్లు పరిశీలిస్తూ వచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తుంటున్నారు. అందువల్ల ఒకప్పుడు గవర్నర్ పదవి అంటే హోదా దర్జా కానీ ఇపుడు క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు. అంతే కాదు ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దాంతో రాజ్యాంగపరమైన అంశాల మీద అవగాహనతో పాటు నిబద్ధత పట్టు ఉన్న వారిని ఆర్ ఎస్ ఎస్ మూలాలు ఉన్న వారిని ఏరి కోరి బీజేపీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో గవర్నర్లుగా పంపుతోంది అని గుర్తు చేస్తున్నారు.

# వైసీపీకి బొత్స ఫ్యామిలీయే దిక్కా ?



ఆ ఆ రెండు జిల్లాలలో వైసీపీకి బలమైన నాయకత్వం అంటే సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వైపే చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నిక ఏదైనా పదవులు ఏవైనా తొలి ప్రాధాన్యత బొత్స ఫ్యామిలీకే దక్కుతోంది. దాంతో బొత్స కుటుంబం తప్పించి వైసీపీకి వేరే దిక్కు లేదా అన్న చర్చ అయితే పార్టీ లోపలా బయటా సాగుతోంది. ఇంతలా బొత్స ఫ్యామిలీ మీద ఒక రాజకీయ పార్టీగా వైసీపీ ఆధారపడడం భవిష్యత్తు రాజకీయానికి ఏ మాత్రం మేలు చేసే పరిణామం కాదని అంటున్నారు. నిజానికి బొత్స ఉత్తరాంధ్ర వైసీపీ రాజకీయాల్లో పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆయన చొరవ అండ దండ పార్టీకి కావాల్సిందే. అదే సమయంలో ఆల్టర్నేషన్ లీడర్ షిప్ ని కూడా అభివృద్ధి చేసుకోవాలన్న మాట వినిపిస్తోంది. ఇక చూస్తే విశాఖ మేయర్ సీటు జనరల్ మహిళగా రిజర్వ్ అయింది. ఈ సీటుకు పోటీకి వైసీపీలో ఎవరు ఉన్నారు అంటే మొదటిగా బయటకు వచ్చిన పేరు మాజీ ఎంపీ బొత్స సతీమణి అయిన బొత్స ఝాన్సీ లక్ష్మి. ఆమెను మేయర్ అభ్యర్థిగా బరిలోకి నిలబెట్టాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఆమెది విశాఖ జిల్లా కావడంతో పక్కా లోకల్ కార్డు ఉపయోగపడుతుందని లెక్క వేస్తున్నారు. అలాగే ఆమె గత ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేశారు. దాంతో ఆమెకు బాగానే ఓట్లు లభించాయి. దాంతో ఆమెకు మేయర్ సీటు ఇస్తే అర్థ బలం అంగబలం అంతా సమకూరుతుందని భావిస్తూ ఈ ప్రతిపాదన చేశారు. అయితే మేయర్ గా పోటీ చేసేందుకు బొత్స ఝాన్సీ లక్ష్మి ఆసక్తిని చూపించడం లేదని అంటున్నారు. మరో వైపు చూస్తే విజయనగరం జెడ్పీ చైర్మన్ పదవికి పోటీ అంటే కూడా బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష పేరునే అధినాయకత్వం పరిశీలిస్తోంది అని వార్తలు వస్తున్నాయి. ఆమె పేరుని చాలా కాలం క్రితమే బొత్స ప్రకటించారు. అయితే ఆ తరువాత రాజకీయం మొత్తం మారిపోయింది. విజయనగరం జిల్లాలో చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు. దాంతో ఇప్పుడు ఆయన రాజకీయ పలుకుబడి ప్రభావంతో వైసీపీ బలం సగానికి సగం తగ్గిస్తారని అంటున్నారు. ఈ నేపథ్యంలో బొత్స కుటుంబం పోటీకి సుముఖత వ్యక్తం చేయడం లేదని వార్తలు వస్తున్నాయి. అయినా సరే వైసీపీ హైకమాండ్ అయితే బొత్స అనూష వైపు మొగ్గు చూపుతోందని అంటున్నారు. చిత్రమేంటంటే ఈ మధ్యనే ఆమెను భీమిలీ అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జిగా ప్రకటించారు. ఆమె ఆ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇపుడు మళ్లీ ఆమెనే జెడ్పీ చైర్మన్ రేసులోకి తీసుకుని వస్తున్నారు. దీంతో వైసీపీలో మరో నేత లేరా అన్న చర్చ సాగుతోంది.ాశ్రీంశీ =ఘుఃఁ – తెలుగు రాష్ట్రాల నుంచి ఆ ఇద్దరే గవర్నర్లు ! కొత్త నాయకత్వం కోసం : టీడీపీ విషయానికి వస్తే ఎంతో మంది కొత్త నాయకులను తయారు చేసుకుంటోంది అని గుర్తు చేస్తున్నారు. వైసీపీ మాత్రం సీనియర్ నేతలు వారి కుటుంబాల చుట్టే తిరుగుతోందని ఎత్తి చూపుతున్నారు. రాజకీయాల్లో అవకాశాలు ఇస్తేనే క్యాడర్ అయినా లీడర్ అయినా పనిచేస్తారు. అలా కాదూ కూడదు అంటే జంపింగ్స్ చేస్తూ ఉంటారు. వైసీపీ ఈ విషయాన్ని గ్రహించి సరైన వ్యక్తులను సమర్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అంటున్నారు. అలా చేస్తే రానున్న కాలంలో వైసీపీకి అది శ్రీరామ రక్షగా ఉంటుందని చెబుతున్నారు.

# మేయర్ లేదా జెడ్పీ చైర్మన్ గా ముద్రగడ కుమార్తె ?



కాపు నాయకుడు, మాజీ మంత్రి దివంగత ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతికి కీలకమైన పదవిని ఇచ్చేందుకు జనసేన వ్యూహ రచన చేస్తోంది అని అంటున్నారు. ఇప్పటికే వంగవీటి రాధాక్రిష్ణను జనసేనలోకి తీసుకుని విజయవాడ పరిసరాలలో పార్టీ బలం పెంచుకున్న జనసేన గోదావరి జిల్లాలలో మరింతగా పాతుకునిపోవాలని చూస్తోంది. దాంతో కాపుల ఐకాన్ గా పేరుపడిన ముద్రగడ పద్మనాభం కుమార్తెకు జనసేనలో మంచి పొజిషన్ ఇవ్వాలని చూస్తోంది అని అంటున్నారు. ముద్రగడ జీవించి ఉన్నపుడే 2024 ఎన్నికల ముందు ఆయన కుమార్తె క్రాంతి జనసేనలో చేరారు. అయితే ఇన్నాళ్ళు ఆమె పార్టీ పరంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో పనిచేస్తూ వస్తున్నారు. అక్కడ ఇటీవలనే వైసీపీ మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత పరువుల సుబ్బారావు జనసేనలో చేరారు. దాంతో ఆయన 2029 ఎన్నికల్లో ఆ సీటు నుంచి పోటీ చేస్తారు అని తెలుస్తోంది. దాంతో క్రాంతికి మంచి స్థానం ఇవ్వాలని జనసేన అధినాయకత్వం ఆలోచన చేస్తోంది అని అంటున్నారు.ాశ్రీంశీ =ఘుఃఁ – ఖైరతాబాద్ ఉప ఎన్నికపై ఆర్ఆర్ సర్వే.. ఏ పార్టీ? ఏ అభ్యర్థికి లీడ్ అంటే? కాకినాడ మేయర్ రేసులో : ఇక కాకినాడ మేయర్ సీటుని పొత్తులో భాగంగా జనసేన తీసుకుంటోంది. దాంతో ఆ సీటులో పోటీకి క్రాంతిని నిలబెట్టాలని ఆలోచిస్తోంది అని అంటున్నారు. ఒకవేళ అలా సాధ్యపడకపోతే తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఆమెను పోటీ చేయించాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఈ రెండు సీట్లను జనసేన పొత్తులో తీసుకుని పోటీ చేయబోతోంది. దాంతో ముద్రగడ కుమార్తెకు కీలక పదవిని అప్పగించాలని జనసేన చూస్తోంది అని అంటున్నారు. జనసేన పార్టీ పరంగా పటిష్టం కావడమే కాదు ఉత్తరాంధ్రా నుంచి దక్షిణ కోస్తా జిల్లాల వరకూ విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలో బలమైన సామాజిక వర్గాలకు చెందిన కుటుంబాలను పార్టీలో కీలకంగా చేస్తూ మరింతగా ఆ వర్గాలకు దగ్గర కావాలని చూస్తోంది. ఇక వంగవీటి అంటే ఒక బ్రాండ్ ఉంది. ఆయన జనసేనలో చేరడంతో ఆ పార్టీకి మరింతగా బలం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అదే విధంగా ముద్రగడ మరణించారు. ఆయన చేసిన సేవలకు గానూ ఎంతో మంది అభిమానులు ఉన్నారు. ఆయన వారసుడిగా కుమారుడు వైసీపీలో ఉన్నారు. అయితే ముద్రగడ కుమార్తెకు మంచి స్థానం కల్పించడం ద్వారా ఆయన అభిమానులను కూడా ఏకీకృతం చేస్తూ జనసేన మరింతగా బలోపేతం చేసుకోవాలన్న వ్యూహం ఉంది అని అంటున్నారు. జనసేన అంటే కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందినది కాదు అన్న భావనను వ్యాప్తి చెందేలా చూడడం అదే సమయంలో ఇతర వర్గాలను కూడా దగ్గరకు తీయాలన్న ఆలోచన కూడా ఉందని అంటున్నారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూడా జనసేన పెద్ద పీట వేస్తుందని చెబుతున్నారు. అలాగే బడుగు వర్గాలకు తగిన ప్రాధాన్యత పార్టీ పరంగా ఇచ్చేందుకు చూస్తున్నారు. వైసీపీ నుంచి పెద్ద ఎత్తున వలసలను ప్రోత్సహించడం ద్వారా జనసేన స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యేనాటికి ఏపీలో కీలకమైన శక్తిగా ఆవిర్భవించాలని చూస్తోంది అని అంటున్నారు. 2029 ఎన్నికలలో జనసేన మరింతగా బలం పెంచుకోవడానికి స్థానిక సంస్థల ఎన్నికలను ఒక మార్గంగా చేసుకుంటోంది అని అంటున్నారు. అందుకే పట్టుదలగా పట్టుబట్టి మరీ తనకు కావాల్సిన సీట్లను పొత్తులో భాగంగా తీసుకుంటోంది అని చెబుతున్నారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేసు: 130 కోట్ల ఆస్తులు ఎటాచ్..

తిరుమల శ్రీవారి పవిత్ర ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యిని వినియోగించారన్న కేసులో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. తిరుమలకు నెయ్యిని సరఫరా చేసిన మూడు కంపెనీలకు చెందిన 130 కోట్ల రూపాయల ఆస్తులను ఎన్ ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్(ఈడీ) అధికారులు అటాచ్ చేశారు. వీటిలో భోలే బాబా, సుకృతి, శ్రీవైష్ణవి డెయిరీలు ఉన్నాయి. ఈ మూడు సంస్థలు కూడా వైసీపీ హయాంలో భారీ ఎత్తున తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యిని సరఫరా చేశాయి. వీటిలో భారీ కల్తీ జరిగిందని.. సీబీఐ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు. అసలు పాలు లేకుండానే నెయ్యిని తయారు చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ క్రమంలోనే మరింత లోతుగా విచారించేందుకు.. నెయ్యి కల్తీ ఘటనలో సొమ్ములు చేతులు మారాయని భావిస్తున్న ఈడీ అధికారులు ఆయా సంస్థల ఆస్తులను అటాచ్ చేసినట్టు తెలిపారు. ఈ సంస్థల కీలక వ్యక్తుల ఆస్తులపైనా చర్యలు తీసుకున్నారు. మొత్తంగా మూడు కీలక సంస్థలపైనా కేసులు పెట్టడం, ఆస్తులు అటాచ్ చేయడం వరకు అయిపోయింది. అయితే.. ఇవి ఏమూలాకు? అనేదిప్రధాన ప్రశ్న. దాదాపు రెండు నుంచి మూడు వేల కోట్ల రూపాయల విలువైన నెయ్యిని వినియోగించినట్టు తిరుమల అధికారులు చెబుతున్నారు. కానీ.. తాజాగా 130 కోట్ల రూపాయల ఆస్తులను మాత్రమే అటాచ్ చేశారు. ఇవి కూడా రేపు కోర్టులో ఏమేరకు నిలబడతాయన్నది ప్రశ్న. వాస్తవానికి ఇప్పటికే నాటి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్‌గా పనిచేసిన వైసీపీనేత రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పీయే చిన్నప్పన్నను కూడా అధికారులు అరెస్టు చేశారు.అతని అకౌంట్‌లోని సొమ్మును కూడా ఫ్రీజ్ చేశారు. కానీ.. ఇప్పటి వరకు కింగ్ పిన్ ఎవరనేది తేల్చలేక పోయారు. అంతేకాదు.. అసలు ఈ కేసులో పెద్దల పేర్లుకానీ.. వారి విచారణ కానీ ఎక్కడా లేకుండా పోవడం గమనార్హం. తాజాగా కూడా అదే జరిగిందన్న వాదన వినిపిస్తోంది. 2 నుంచి 3 వేల కోట్ల రూపాయల అవినీతి వ్యవహారంలో 130 కోట్ల రూపాయల మేరకు అటాచ్ చేయడంపై పెదవి విరుస్తున్నారు. ఇప్పటి వరకు తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో వైవీ సుబ్బారెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డి, మరో ఈవో సింఘాల్ వంటివారిని అధికారులు విచారణ వరకు మాత్రమే పరిమితం చేశారు. వారి పేర్లను కూడా ఎక్కడా కేసులో నమోదు చేయలేదు. అంతేకాదు.. మరోసారి విచారణకు కూడా పిలవలేదు. మొత్తం




కంపెనీలపైనే ఆధారపడినట్టు కనిపిస్తోందన్న వాదన ఉంది. నిజానికి ఇండెంటు నుంచి ఆర్డర్ వరకు.. ఈ విషయంలో పెద్దల పాత్ర లేకుండా జరుగుతుందా? అన్నది కీలక ప్రశ్న. కానీ.. సీబీ ఐ అధికారులు కేసు దర్యాప్తును పూర్తి చేయగా.. ఈడీ అధికారులు కేవలం ఆస్తుల అటాచ్‌మెంటుకే పరిమితం అయ్యారు.

## చీరల అలంకారంతో గద్దె లో అమ్మవారు



గోకవరం అక్టోబర్ 15 జీఎస్బి వార్త : గోకవరంలోని శ్రీ వీరభద్ర గద్దె మరియు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి ఐదో రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ఆర్యవైశ్య మహిళా సంఘం భక్తుల ఆధ్వర్యంలో రకరకాల చీరలతో లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు.

## రూటు మార్చిన మన్యం పెద్దపులి

**దసరా సెలవులకు మన్యం అభయరణశీ లోకి ఎంట్రీ ఇచ్చిన మన్యం పెద్దపులి**



గోకవరం అక్టోబర్ 15జి ఎస్ బి వార్త ఫ ఏలూరు జిల్లా.... తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల్లో వారం రోజులుగా ప్రజలను భయాందోళనకు గురిచేసిన మన్యం పెద్దపులి దసరా సెలవులకు తన మన్యం లోని బుట్టాయుగూడెం మండలంను నుండి పాపికొండల అభయారణ్యంలోకి ప్రవేశించినట్లు తెలియ వచ్చింది..

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధంకండి: తుమ్మలపల్లి రమేష్

**కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన జనసైనికులకు ప్రాధాన్యం వారికి అవకాశం కల్పిస్తాం**



గోకవరం, అక్టోబర్ 15:జి ఎస్ బి వార్త : జగ్గంపేట నియోజకవర్గం గోకవరం పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో గోకవరం మండల జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో జనసైనికులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, జనసేన పార్టీ పోటీ చేసే స్థానాల్లో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయాలని కోరారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన జనసైనికులను గుర్తించి, వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తాం. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ, కష్టసుఖాల్లో పార్టీకి చేదోడువాదోడుగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను గుర్తించి, వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించేలా కృషి చేస్తాం. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు రావాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు బలమున్న స్థానాల్లో సమర్థులైన అభ్యర్థులను బరిలో నిలిపి విజయాలు సాధించే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జనసేన అభ్యర్థులతో పాటు కూటమి అభ్యర్థుల విజయానికి కూడా జనసైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించాలని సూచించారు. అనంతరం గోకవరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసైనికులతో గ్రామాలవారీగా పార్టీ పరిస్థితులు, కార్యకర్తల బలం, స్థానిక రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలు, కూటమి పార్టీల మధ్య సమన్వయంపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్తలు, నిర్వహణదళ సభ్యులు, సపోర్టింగ్ టీం సభ్యులు, గోకవరం మండల జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవాలు పందిరిరాట ప్రారంభం



అనపర్తి అక్టోబర్ 15 (జి ఎస్ బి వార్త ) స్థానిక కెనాల్ రోడ్ వద్ద వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల 53వ కళ్యాణ మహోత్సవం సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద ఉపాధ్యాయుడు, తెలుగు భాషాభిమానుల సంఘం అధ్యక్షులు వై బి యస్ ఆచార్యులు దంపతులచే పందిరిరాట వేయడం జరిగింది. అనపర్తి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వచ్చే నవంబర్ 19 నుండి 29 వరకు బ్రహ్మం గారి కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ మహోత్సవంలో భక్తులందరూ భాగస్వాములు అవ్వాలని సంఘ అధ్యక్షులు పోలేపల్లి వెంకట లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాలలో బ్రోమోడయోలిన్ మందు పంపిణీ

కాజులూరు( జి ఎస్ బి వార్త) 15 అక్టోబర్ : కాజలూరు మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'సామూహిక ఎలుకల నివారణ' కార్యక్రమం రైతు సేవా కేంద్రాల ద్వారా ఉచితంగా బ్రోమోడయోలిన్ మందు పంపిణీ విషపు ఎర తయారీ, వినియోగంపై రైతులకు ప్రత్యక్ష అవగాహన పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ఎలుకల బారి నుంచి పంటలను కాపాడుకోవడానికి కాజలూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'సామూహిక ఎలుకల నివారణ' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. పంట పొలాల్లో ఎలుకల తీవ్రతను తగ్గించేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న రైతులందరికీ ప్రభుత్వం తరఫున ఉచితంగా బ్రోమోడయోలిన్ మందును పంపిణీ చేశారు. రైతులు తమ పొలాల్లో విషపు ఎరను సులభంగా మరియు సమర్థవంతంగా ఏ విధంగా తయారు చేసుకోవాలో అధికారులు ప్రత్యక్షంగా చేసి చూపించారు. 100 గ్రాముల విషపు ఎర తయారీకి నూకలు: 96 గ్రాములు బ్రోమోడయోలిన్ మందు: 2 గ్రాములు వంట నూనె: 2 గ్రాములు. ముందుగా 96 గ్రాముల నూకలకు 2 గ్రాముల వంట నూనెను బాగా పట్టించాలి. ఆ తర్వాత 2 గ్రాముల బ్రోమోడయోలిన్ మందును చేర్చి సమంగా కలిపి 100 గ్రాముల విషపు ఎరను తయారు చేయాలి అని నేరుగా చేసి చూపించడం జరిగింది. 10 గ్రాముల చొప్పున చిన్న చిన్న పొట్లాలుగా చుట్టి, పొలాల్లోని క్రియాశీలక (ఎలుకలు తిరిగే) బొరియల వద్ద ఉంచాలని అధికారులు సూచించారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎలుకల నివారణ అనేది ఒకరిద్దరు రైతులు చేస్తే పూర్తి ఫలితం ఉండదని, మండలంలోని రైతులందరూ ఒకేసారి సామూహిక ఉద్యమంగా చేపట్టినప్పుడే ఎలుకల సంతతి తగ్గి పంట నష్టాన్ని సమర్థవంతంగా నివారించవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (కాజులూరు) ప్రశాంత్, శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు (వాలూరు) మరియు రైతులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ, కాజలూరు మండలం

## డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో అలయన్స్ క్లబ్ ఆఫ్ శరవణ



కాకినాడ, అక్టోబర్ 15: (జిఎస్ బి వార్త) : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారత క్షిపణి పితామహుడు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలను గురువారం కాకినాడలోని వివేకానంద పార్క్ ప్రాంగణంలో క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు మరియు కార్యక్రమ చైర్మన్ అలై. యక్కల మోహనరావు అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం క్లబ్ సభ్యులు పుష్పాంజలి ఘటించి ఆయనకు తమ గౌరవాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం గారు నిరాడంబరతకు, దేశభక్తికి, అంకితభావానికి ప్రతీక అని అన్నారు. శాస్త్రవేత్తగా దేశ రక్షణ రంగానికి విశేష సేవలందించడంతో పాటు, రాష్ట్రపతిగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని కలాం గారు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ చైర్మన్ అలై. యక్కల మోహనరావు మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం గారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి, తన ప్రతిభ, కృషి, పట్టుదలతో దేశంలోనే అత్యున్నత పదవిని అధిరోహించిన మహనీయుడని కొనియాడారు. యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. అబ్దుల్ కలాం గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్య, విజ్ఞానం, నైతిక విలువలు, దేశసేవ పట్ల యువతలో అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు అలై. యడవల్లి మురళీధర్, అలై. ఏ. భాస్కరరావు, అలై. బండారు భాస్కరరావు, అలై. కుటుంబరావు, క్లబ్ కార్యదర్శి అలై. దామిశెట్టి శ్రీనివాస్ తదితర క్లబ్ సభ్యులు పాల్గొని డాక్టర్ అబ్దుల్ కలాం గారికి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ అబ్దుల్ కలాం గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, సమాజ సేవతో పాటు యువతలో దేశభక్తి, విద్య, విజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు తమ క్లబ్ కృషి చేస్తుందని అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ సభ్యులు తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి : కమిషనర్



పెద్దాపురం, అక్టోబర్ 15, జి ఎస్ బి వార్త : స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా పెద్దాపురం మున్సిపల్ ఎన్నికలకు 32 వార్డులకు ఈనెల 16వ తేదీ నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, దానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లపై ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ప్రక్కన గల ఆడిటోరియంలో అన్ని వార్డులు మరియు చైర్మన్ కి సంబంధించి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతీ 4వార్డులకు ఒక ఎన్నికల అధికారిని, చైర్మన్ నామినేషన్ లకు సంబంధించి ఒక ఎన్నికల అధికారిని మొత్తంగా 9మంది ఎన్నికల అధికారులను ఎన్నికల కమీషన్ నియమించగా వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నామినేషన్ పక్రియ సందర్భంగా మున్సిపల్ ఆడిటోరియం భయట 4హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామన్నారు.16 నుంచి 18 వరకు నామినేషన్ పక్రియ,19వ తేదీన నామినేషన్ ల పరిశీలన, 20,21 తేదీల్లో నామినేషన్లు ఉప సంహరణ ఉంటుందన్నారు. అనంతరం అభ్యర్థులను ఫైనల్ చేసి 28 తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగుకు సంభందించి ప్రతీ వార్డుకు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 32 రెండు వార్డులకు 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇంకా బ్యాలెట్ బాక్స్ ల భద్రతకు, 30వ తేదీ ఓట్ల లెక్కింపునకు స్థానిక రామారావు పేటలోని బ్రాహ్మణ కమ్యూనిటీ హాలును ప్రతిపాదించినట్టు కమిషనర్ చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో దానిని ఖరారు చేయాల్సి ఉందన్నారు. కాగా పెద్దాపురం మున్సిపాల్టీలో ఎన్నికల నియమావాళి అమల్లో ఉన్నందున ప్రజలు, అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ బ్యానర్లు ఏర్పాటు, సమావేశాలు వంటి కార్యక్రమాలు చేపట్టారాదని ఈ సందర్భంగా కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా నామినేషన్ ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను, బ్యాలెట్ బాక్స్ లు భద్రపరచే స్ట్రాంగ్ రూము ను సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ తో కలసి కమిషనర్ పరిశీలించారు.

## చైర్మన్ సీట్ పై పెద్దాపురంలో ఉద్రిక్త వాతావరణం...

**కోడ్ అమలులో ఉన్నా రోడ్డుపై భారీ నిరసన - పెట్రోల్ పోసుకుని అభిమాని నిరసన**



పెద్దాపురం, అక్టోబర్ 15, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మున్సిపాలిటీ చైర్మన్ సీటు కేటాయింపు పై పట్టణంలో గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పెద్దాపురం చైర్ పర్సన్ సీటు కూటమి పార్టీలో ఒకటైన జనసేనకు కేటాయించినట్టు వస్తున్న వార్తలపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆవేశానికి గురయ్యారు. మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజుకు తొలుత చైర్మన్ సీటు దక్కుతుందనే ఆశతో గత రెండు రోజులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సూరిబాబు రాజు అభిమానులు ఆయనకు స్వీట్లు తినిపించడం, అభినందనలు తెలపడం జరిగింది. ఆఖరి ఘట్టంలో పెద్దాపురం చైర్మన్ సీటు జనసేన పార్టీకి కేటాయిస్తున్నట్టు ప్రకటించడంతో సూరిబాబు రాజు అనుచరులు, అభిమానుల్లో ఒకసారిగా ఆవేశం కట్టలు తెంచుకుంది. దానితో పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీగా పార్టీ కార్యకర్తలు, నాయకులు చేరి ధర్నా, రాస్తారోకో ఆందోళన కార్యక్రమాలు గురువారం చేపట్టారు. అలాగే రాజా సూరిబాబు రాజు గృహం వద్ద అతని అభిమాని ఒకరు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతికి ప్రయత్నించగా అక్కడే ఉన్న రాజు సూరిబాబు రాజు అభిమానులు అతనిపై నీళ్లు పోసి ఆ అభిమానిని ఓదార్చే కార్యక్రమం చేపట్టారు. కాగా నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పెద్దాపురం చైర్మన్ టికెట్ తమ నాయకుడు రాజా సూరిబాబు రాజు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలుగుదేశం పార్టీనుంచే పోటీ చేసే విధంగా సీటును మార్పు చేయాలని నినాదాలు చేశారు. అలా చేస్తేనే ఎన్నికలకు సహకరిస్తామని, లేదంటే తమ సహకారం ఈసారి ఎన్నికల్లో ఉండదంటూ ఆందోళనలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు వారి నిర్ణయాన్ని వెల్లడించారు. చైర్మన్ సీటు కేటాయింపు విషయంలో ఏర్పడిన బంగపాటు తో పెద్దాపురం పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తోంది. ఇలా ఉండగా సాయంత్రం 5 గంటల లోగా తమ నాయకుని చైర్మన్ సీటు విషయంలో సరైన నిర్ణయం తీసుకోకుంటే తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని పార్టీ నాయకులు హెచ్చరించారు. ఒకపక్క ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఈ విధమైన నిరసనలకు అనుమతులు లేకపోయినప్పటికీ స్థానికంగా ఉన్న డిఎస్పీ స్థాయి అధికారులు తగినంతగా భద్రత చర్యలు తీసుకోకపోవడం విశేషం. కాగా ఈ నిరసనలు ఎలాంటి పరిణామలకు దారితీస్తాయానే విషయంలో పట్టణ ప్రజలంతా ఉత్కంఠ గా ఎదురు చూస్తున్నారు.




## నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ



పెద్దాపురం, అక్టోబర్ 15, జి ఎస్ బి వార్త : పెద్దాపురం నియోజకవర్గం లోని పెద్దాపురం, సామర్లకోట మున్సిపాలిటీల్లో చైర్మన్ లతో పాటు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పోటీలో ఉంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మందపల్లి సత్యానందరావు ప్రకటించారు. గురువారం పెద్దాపురం మున్సిపాలిటీలో చైర్ పర్సన్ అభ్యర్థిగా పట్టణ అధ్యక్షులు తోట కరుణాకర్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పార్టీగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నుంచి సామర్లకోట పెద్దాపురం మున్సిపాలిటీలో చైర్మన్ లతో పాటు అన్ని వార్డుల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలబెడుతున్నట్టు తెలిపారు. పేదల సంక్షేమానికి, పేద ప్రజల అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నటి చెప్పారు. కాంగ్రెస్ పార్టీని పూర్వపు మాదిరిగా ప్రజలు ఆదరించి తమ అభ్యర్థులకు విజయాన్ని చేకూర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ మలకల సూర్యారావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సూర్య ప్రకాష్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం లో ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లు



సామర్లకోట, అక్టోబర్ 15, జి ఎస్ బి వార్త : గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని సామర్లకోట లారీ స్టాండ్ వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 10 వేల మంది స్వామి వారి అన్న ప్రసాదములను స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లు లారీ స్టాండ్ ఆవరణలో గణపతి స్వామివారిని దర్శించుకన్నారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, పెదిరెడ్ల కృష్ణ, ప్రభాకర్ కూటమి నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్న ప్రసాద వితరణకు విరాళం




ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) అక్టోబర్ 15 : కరీంనగర్ ,రంగారెడ్డి వాస్తవ్యులు శ్రీమతి కె ప్రణతి, చిరంజీవి కె అనన్య మరియు వారి కుటుంబ సభ్యులు ?100000/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.

## సామర్లకోట లో పోలీసుల కవాతు... ఆపరేషన్ త్రిశూల్ పై ప్రజలకు అవగాహన



సామర్లకోట, అక్టోబర్ 15, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సామర్లకోట పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో కాకినాడ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పోలీసుల భారీ కవాత్ నిర్వహించి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నియమావాళి పై అవగాహన, ఆపరేషన్ త్రిశూల్ పై భారీ పోలీస్ ర్యాలీ నిర్వహించారు.

సామర్లకోట పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ స్టేషన్ సెంటర్ రింగ్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బల్ల మార్కెట్, బ్రౌన్ పేట, ఆంజనేయస్వామి ఆలయం మీదుగా మెహర కాంప్లెక్స్, మఠం సెంటర్ నుంచి తిరిగి స్టేషన్ సెంటర్ కు చేరుకుంది. ర్యాలీలో పోలీస్ సిబ్బంది రెండు భారీ బ్యానర్లను ప్రదర్శించారు. "మీ ఓటు – మీ హక్కు – మీ బాధ్యత" ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, డబ్బులు, మద్యానికి లొంగవద్దని వాటిద్వారా పిలుపునిచ్చారు. అలాగే "ఆపరేషన్ త్రిశూల్"పేరిట కాకినాడ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో "సురక్షిత సమాజం కోసం – మాదకద్రవ్యాల నివారణ", "మహిళా భద్రత", "సురక్షిత" "రోడ్డు ప్రమాదాలపై" ప్రజలకు చైతన్యం కల్పించారు. పట్టణ పరిధిలోని 29 పోలింగ్ లొకేషన్లు, 72 పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయవచ్చని, ఎన్నికల నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ కృష్ణ భగవాన్ తెలిపారు. ఈ ర్యాలీలో సీఐ, ఎస్ఐలు, మహిళా పోలీసులు, ఏఆర్ సిబ్బందితో సహా 80 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోకవరంలో వీఆర్ఏల సమ్మె వాయిదా

గోకవరం అక్టోబర్ 15జి ఎస్ బి వార్త : గోకవరంలో సెప్టెంబర్ 15వ తేదీ నుండి వీఆర్ఏలు చేస్తున్నస మ్మె తాత లి కం గా వాయిదా పడింది ఎన్నికల కోడ్ ఎన్నికల కోడ్ రావడం సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు దగ్గర హామీ ఇవ్వడంతోజె ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ముగిసిన తర్వాత హామీలు నెరవేర్చకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని విఆర్ఎల్ తెలిపారు





# సినీ కబుర్లు

## క్రేజీ కళ్యాణం 'బరాత్'.. క్రేజీ క్రేజీగా..



దసరా పండగ వేళ ప్రేక్షకులను నవ్వించేందుకు సిద్ధమవుతోంది 'క్రేజీ కళ్యాణం'. ఆ సినిమా విడుదలకు ముందు నిర్వహించిన 'బరాత్' (ప్రీ రిలీజ్ ఈవెంట్)లో మూవీ టీమ్ అంతా ఒక ఇంట్లో పెళ్లి వేడుక జరుగుతున్నట్లుగా ఫుల్ జోష్ తో పాల్గొంది. సినిమా విశేషాలను షేర్ చేసుకుంటూ.. తమ ఎక్స్పీరియన్సులను గుర్తు చేసుకుంది. ఆ ఈవెంట్ లో మూవీ టీమ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు అందరినీ అట్రాక్ట్ చేస్తున్నాయి. 'క్రేజీ కళ్యాణం' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీ సీనియర్ నటుడు వీకే నరేశ్ తెలిపారు. సినిమా ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని చెప్పారు. తరుణ్ భాస్కర్, అనుపమ పరమేశ్వరన్ జోడీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ప్రశంసించారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ, కామెడీ టైమింగ్ బాగా కుదిరాయని పేర్కొన్నారు. సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. దర్శకుడు భద్రాప్ప గజూల, నిర్మాత జగన్ మోహన్ రెడ్డి పై ప్రశంసలు కురిపించారు. ప్రభాస్ బాలీవుడ్ డైరెక్టర్లను నమ్మకపోవడానికి కారణం... నటుడు కిరీటి కూడా సినిమా షూటింగ్ అనుభవాలను పంచుకున్నారు. మూవీ టీమ్ అంతా ఒక కుటుంబంలా కలిసిపోయి సరదాగా గడిపామని గుర్తు చేసుకున్నారు. తన రోల్ ప్రేక్షకులను అలరిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడు, నిర్మాతలకు థ్యాంక్స్ తెలిపారు. థియేటర్లలో ప్రేక్షకులకు పండగలాంటి ఎంటర్టైన్మెంట్ అందుతుందని చెప్పారు. సంగీత దర్శకుడు సురేశ్ బొబ్బిలి ఆ సినిమా పాటల గురించి మాట్లాడారు. సాంగ్స్ అన్నీ జోష్ లో, ఎంటర్టైన్మెంట్ పంచేలా రూపొందించామని తెలిపారు. సీన్స్ కు తగినట్లుగా బ్యాక్ గ్రౌండ్ వచ్చిందని చెప్పారు. పాటలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్ తెలుపుతూ.. ఆ సినిమా మ్యూజిక్ పరంగా కూడా మంచి విజయాన్ని అందుకుంటుందని ఎక్స్పెక్ట్ చేశారు. 'కాకా ధూమ్ ధమాకా' అనే బరాత్ పాటతో పాటు హీరో, హీరోయిన్ మధ్య వచ్చే మరో పాటను రాసినట్లు తెలిపారు. రామ్ మిర్యాల పాడిన ఆ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు. ఫోక్ సింగర్ వెంకన్న సినిమా కథను ప్రశంసించారు. జీవితంలోని ఎమోషన్స్ ను 'క్రేజీ కళ్యాణం'లో చక్కగా చూపించారని తెలిపారు. కామెడీ, కన్నీళ్లు, తండ్రి ప్రేమ వంటి అంశాలు ఇందులో సమానంగా ఉంటాయని చెప్పారు. అనుపమకు తెలుగోళ్ల సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది: తరుణ్ భాస్కర్ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ తమ జీవితంలోని ఇన్సిడెంట్స్ గుర్తుకొస్తాయని అభిప్రాయపడ్డారు. ఫ్యామిలీ వాల్యూస్, ఆడపిల్లల గొప్పతనాన్ని చాటే ఆ చిత్రం మంచి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు భద్రాప్ప జీవితాన్ని దగ్గరగా గమనించి కథను రూపొందించారని కొనియాడారు. సినిమాలో పాట పాడే అవకాశం ఇచ్చిన దర్శకుడు, నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్ సురేశ్ బొబ్బిలి, లిరిక్స్ రైటర్ శ్యామ్ కాసర్లకు థ్యాంక్స్ తెలిపారు. ఆ తర్వాత 'కాకా ధూమ్ ధమాకా.. లగ్గమింట్ల పందిల్లే పడ్డాకా..' పాటను స్టేజ్ పై పాడి అందరిలో జోష్ నింపారు.

## ఈ సీనియర్ డైరెక్టర్లు కంబ్యాక్ ఇస్తారా?



తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒకప్పుడు స్టార్ డైరెక్టర్లతో సినిమా చేయడానికి స్టార్ హీరోలు క్యూ కట్టేవారు. అలాంటి దర్శకులు ఇప్పుడు ఒక్క విజయాన్ని సాధించడానికి నానా తంటాలు పడుతున్నారు. ఇండస్ట్రీలో సక్సెస్ ఉంటేనే అవకాశం వస్తుంది. లేకపోతే కనుమరుగైపోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. హీరోల డేట్స్ కోసం వెయిట్ చేసే దుస్థితి నుంచి బయటపడి భారీ కంబ్యాక్ ఇవ్వాలని సన్నాహాలు చేస్తున్న సీనియర్ దర్శకులపై ప్రత్యేక కథనం... పూరి జగన్నాథ్ తెలుగు సినిమా ఇండస్ట్రీ లో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్...'బద్రి' సినిమాతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు...తెలుగు ఇండస్ట్రీలో హీరోల క్యారెక్టరైజేషన్ మీద కథలను రాయడంలో పూరి సిద్ధహస్తుడు. ఈ మధ్య కాలంలో పూరి డైరెక్షన్లో వచ్చిన సినిమాలు పెద్దగా సక్సెస్ లను సాధించడం లేదు. దాంతో ఎలాగైనా సరే భారీ కంబ్యాక్ ఇవ్వాలని విజయ్ సేతుపతి తో 'స్లమ్ డాగ్' అనే సినిమాని చేశాడు. తొందరలోనే రిలీజ్ కి రెడీ అవుతున్న ఈ సినిమా సక్సెస్ ని సాధిస్తే పూరి మరోసారి స్టార్ హీరోలతో సినిమాలు చేస్తాడు. లేకపోతే మాత్రం ఆయన పూర్తిగా డీలా పడిపోయే ప్రమాదం ఉంది. శ్రీను వైట్ల టాలీవుడ్ కమర్షియల్ కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన దర్శకుడు శ్రీనువైట్ల... తనదైన శైలిలో కామెడీ చేస్తూ సినిమా చూసే ప్రేక్షకుడిని ఎంటర్ టైన్ చేసేవాడు. కానీ కాలం మారుతున్న కొద్దీ ఆయన కథల సెలెక్షన్ లో పెద్ద వైవిధ్యాన్ని చూపించకపోవడం రొటీన్ ఫార్ములా కామెడీని నమ్ముకోవడంతో ఆయనకి సక్సెస్ లు కరువయ్యాయి. ప్రస్తుతం శర్వానంద్ తో ఒక సినిమా చేస్తున్నాడు. ఈ మూవీతో సక్సెస్ ను సాధిస్తేనే శ్రీను వైట్ల మరోసారి తన స్టామినా ను చూపించిన వాడు అవుతాడు. లేకపోతే మాత్రం ఆయన కెరియర్ పూర్తిగా డైలమాలో పడిపోయే ప్రమాదం ఉంది హరీష్ శంకర్ 'మిరపకాయ్' తో సక్సెస్ ని సాధించిన హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ తో చేసిన 'గబ్బర్ సింగ్' సినిమాతో స్టార్ డైరెక్టర్ల లిస్టులో చేరిపోయాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు అతనికి పెద్దగా సక్సెస్ లను సాధించి పెట్టలేదు. దాంతో ఆయన మరోసారి భారీ కంబ్యాక్ ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాడు. రీసెంట్ గా చేసిన మిస్టర్ బచ్చన్, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు నిరాశ పరిచాయి. దాంతో ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం స్క్రిప్ట్ రాసుకునే పనిలో ఉన్నాడు. బోయపాటి శ్రీను కెరియర్ మొదట్లో భద్ర, తులసి, సింహా, లెజెండ్ సినిమాలతో సక్సెస్ లను సాధించిన బోయపాటి ప్రస్తుతం ఆ స్థాయి విజయాలను అందుకోలేపోతున్నాడు. బాలయ్యతో 'అఖండ' సినిమా చేసి భారీ విజయాన్ని అందుకున్నాడు. కానీ రామ్ తో చేసిన 'స్కంద' ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేకపోయింది. ఇక గత సంవత్సరం బాలయ్య బాబుతో చేసిన 'అఖండ 2' బోయపాటి కెరీర్ లోనే భారీ ఫ్లాప్ గా నిలిచింది. బోయపాటి ఇప్పుడు ఎవరితో సినిమా చేస్తాడు ఎలాంటి కంబ్యాక్ ఇస్తాడు అనేది తెలియాల్సి ఉంది...




## ఇండియన్ 3.. మళ్ళీ శంకర్ ముందున్న చిక్కులివే!




రెండేళ్లుగా ఎలాంటి సౌండ్ లేకుండా ఉన్న 'ఇండియన్ 3' ప్రాజెక్ట్ సడెన్ గా మళ్లీ కదిలింది. కమల్ హాసన్, శంకర్ కాంబినేషన్ లో ఆగిపోయిన పనులను మళ్లీ మొదలుపెడుతున్నట్లు లైకా ప్రొడక్షన్స్ అనౌన్స్ చేస్తూ 'వార్ మోడ్' అంటూ ఒక పోస్టర్ వదిలింది. అయితే సినిమాను పూర్తి చేయడం ఒక ఎత్తైతే, దాన్ని ప్రేక్షకులకు ఎలా అందించాలనే విషయంలోనే ఇప్పుడు అసలైన గందరగోళం నడుస్తోంది. ఒకవైపు థియేట్రికల్ రిలీజ్, మరోవైపు డైరెక్ట్ ఓటీటీ అంటూ వినిపిస్తున్న పరస్పర విరుద్ధమైన వార్తలు ట్రేడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. నిజానికి 'ఇండియన్ 2' రిలీజ్ కు ముందే శంకర్ చాలా పెద్ద ప్లానింగే వేశారు. రెండు భాగాల షూటింగ్ ఒకేసారి లాగించేసి, రెండో పార్ట్ ఎండింగ్ లో మూడో భాగానికి అదిరిపోయే గ్లింప్స్ కూడా వదిలారు. జస్ట్ ఆరు నెలల గ్యాప్ లోనే సేనాపతిని మళ్లీ దించేయాలని స్కెచ్ వేశారు. కానీ 2024 లో వచ్చిన రెండో భాగం బాక్సాఫీస్ దగ్గర దారుణమైన ట్రోలింగ్ ను, డిజాస్టర్ టాక్ ను మూటగట్టుకోవడంతో ఆ ప్లాన్స్ అన్నీ తలకిందులయ్యాయి. బయ్యర్లకు భారీ నష్టాలు రావడంతో మూడో పార్ట్ అటకెక్కిందనే ప్రచారం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితి చూస్తే 'ఇండియన్ 3'ని కొత్తగా తీయాల్సిన అవసరమైతే లేదు. ఇప్పటికే దాదాపు షూటింగ్ ఎప్పుడో పూర్తయిపోయింది. కొంత బ్యాలెన్స్ భాగాన్ని కంప్లీట్ చేయడంతో పాటు, ఫీడ్ బ్యాక్ ను దృష్టిలో పెట్టుకుని కొన్ని సీన్లను మార్చే ఆలోచనలో ఉన్నారట. ముఖ్యంగా సేనాపతి గతం, ఆయన తండ్రి పాత్ర చుట్టూ తిరిగే పీరియాడిక్ ఎపిసోడ్స్ ఈ కథలో మెయిన్ హైలైట్ అని చెబుతున్నారు. అయితే ఈ కొత్త సీన్ల కోసం మళ్లీ ఎన్ని కాల్షీట్లు అవసరమో, గ్రాఫిక్స్ కు ఎంత సమయం పడుతుందో ఇంకా స్పష్టత లేదు. చాశ్రీంశీ =ఘుస – క్రేజీ కళ్యాణం 'బరాత్'.. క్రేజీ క్రేజీగా.. అసలైన ట్విస్ట్ రిలీజ్ డేట్ల దగ్గరే మొదలవుతోంది. కొందరు వచ్చే సంక్రాంతి బరిలోనే సినిమా ఉంటుందని ప్రచారం చేస్తుంటే, మరికొందరేమో మార్చి లేదా ఏప్రిల్ లో రీషూట్లు ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవేళ మార్చిలో రీషూట్లే జరిగితే జనవరి రిలీజ్ ఎలా సాధ్యమనే ప్రాక్టికల్ లాజిక్ ఇక్కడ మిస్సవుతోంది. వీటన్నింటికీ మించి థియేటర్ల జోలికి వెళ్లకుండా సైలెంట్ గా ఓటీటీలోనే స్ట్రీమింగ్ చేసేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు మరో వార్త కోలీవుడ్ లో చక్కర్లు కొడుతోంది. ఒకవేళ థియేటర్లలో రిలీజ్ చేయాలనుకుంటే మిగిలిన షూట్, వీఎఫ్ఎక్స్, ప్రమోషన్ల కోసం మళ్లీ కోట్లు కుమ్మరించాల్సి ఉంటుంది. పార్ట్ 2 దెబ్బ తిన్న తర్వాత ఆడియన్స్ ను మళ్లీ థియేటర్ల దాకా రప్పించడం అంత ఈజీ టాస్క్ కాదు. బయ్యర్లు కూడా గత ఫలితాన్ని చూసి ఆచితూచి వ్యవహరించే అవకాశముంది. అలాగని కమల్, శంకర్ లాంటి భారీ కాంబో చిత్రాన్ని కేవలం డిజిటల్ స్క్రీన్లకే పరిమితం చేయడం లైకా లాంటి నిర్మాణ సంస్థకు అంత సులువైన నిర్ణయం కాదు. దర్శకుడు శంకర్ తన నెక్స్ట్ డ్రీమ్ ప్రాజెక్ట్ 'వేల్పారి' వైపు అడుగులు వేయాలని చూస్తున్న తరుణంలో.. ఈ పెండింగ్ సినిమాను త్వరగా క్లియర్ చేసుకోవాల్సిన ఒత్తిడి ఆయనపై ఉంది. లైకా టీమ్ వార్ మోడ్ అంటూ ఊదరగొడుతున్నా, రిలీజ్ డేట్ పై గానీ, ఓటీటీ డీల్ పై గానీ ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ క్లారిటీ ఇవ్వలేదు. మరి ఈ సేనాపతి చిక్కుముడిని శంకర్ థియేటర్లలో విప్పుతారా లేక ఓటీటీకి అప్పగించి చేతులు దులుపుకుంటారా అన్నది చూడాలి.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## 5 IAS Officers to Review Yadadri Power Plant Operations



Hyderabad: The State government has deputed five IAS officers to camp at Yadadri Thermal Power Station (YTPS) from October 15 to 30 to review the functioning of four coal streams and power generation. Chevvuru Hari Kiran, Commissioner, Prohibition and Excise will camp from October 15 to 17 while Venkatesh Dhotre, Special Secretary to Government Education Department, from October 18 to 19 and Rahul Raj P.S, Special Commissioner for Cooperation & Registrar, Cooperative Societies from October 22 to 24.

Zendage Hanumant Kondiba, CEO, Arogyasri Health Care Trust, will camp from October 25 to 27 and Killu Sivakumar Naidu, Commissioner, R&R and LA, I&CAD from October 28 to 30. Chief Secretary Sanjay Jaju said the officers would follow Standard Operating Procedures to know whether all four coal streams are functioning and if not what the reasons are. What is the maximum coal flow designed and present status?

What is the grade coal received and whether generation is matching as per grade received or there is any slippage? Whether coal is fed in to all four units to full level, if not reasons there of Whether VGFs are operating or there are any jams reported that is hampering coal feeding in to bunkers and what is the status of works pending by BHEL and what is the rake unloading and turnaround time and how to improve it. Whether all four units are giving full generation or not and if not they have to indicate the reasons for generation loss.

## Ukraine Accuses US of Aiding Russia as Missiles Strike Kyiv



Kyiv: Ukraine on Wednesday accused the United States of helping Russia by failing to warn it of incoming missile strikes and hobbling its military response through changes to the Starlink system it uses on the battlefield. President Volodymyr Zelensky framed the lack of notice about a wave of powerful strikes on Tuesday night and early Wednesday as "completely unjust", and accused Russia of wilfully flouting a supposed "energy ceasefire" announced by US President Donald Trump.A senior official in Kyiv confirmed that the United States had in recent days threatened to stop providing intelligence about Russian missile launches that Ukraine uses to thwart attacks. Trump denied doing so on Tuesday. But they and defence officials also suggested Washington was behind slower speeds reported on some Starlink internet terminals which help Ukraine's military hit Russian-occupied territory and operate interceptor drones.

"It's obvious they (the United States) are helping Russia for some reason," the senior official told AFP. Zelensky adviser Sergiy Beskrestnov said the attacks and Starlink restrictions were more than a coincidence as the network was "the most effective solution" for protecting Ukraine against jet-powered Russian attack drones, which can fly at up to 600 kilometres (370 miles) per hour. "Through their actions, our partners are depriving us of one of the few chances we have to defend the country against jet-powered Shahed drones," he wrote on Telegram.

Ukrainian defence sources said SpaceX, owned by tech titan Elon Musk, "unilaterally restricted the operation of Starshield terminals... without prior warning", hitting connectivity for its drones. Close contact There was no immediate comment from either Musk or SpaceX. But last weekend he backed Trump, who has enraged Western allies by announcing a diesel-supply deal with heavily sanctioned Moscow and blindsided both sides in the nearly five-year conflict by announcing an "energy ceasefire".

Trump also angrily hit out at Zelensky -- and even suggested he should be replaced as president -- unless he stopped Ukrainian long-range attacks on Russian energy infrastructure. In Moscow, Kremlin spokesman Dmitry Peskov said Russia was watching for any sign that Washington's backing for Ukraine may have shifted. "We are carefully noting all this. It is too early to draw any systemic conclusions," he told reporters. President Vladimir Putin's special envoy on economic cooperation, Kirill Dmitriev, meanwhile said the first contracts on providing diesel to the United States would be signed in the coming days. "We are in close, hourly contact with the American side, and everything is moving very quickly," he added. Trump, facing crunch mid-term elections next month, has blamed Ukrainian strikes on Russian oil refineries for the squeeze on fuel supplies and increase in prices at the pump. But most experts say the real reason is the joint US and Israeli attacks on Iran since late February, which have seen Tehran block off the Strait of Hormuz, a vital route for oil and gas shipments. Disrespect Ballistic missiles have now struck the Ukrainian capital, Kyiv, for two nights running, before air raid sirens could sound in time to warn people to take cover in basements, bomb shelters or metro stations. "Russia has never before shown such ostentatious disrespect toward the United States," said Zelensky, accusing Moscow of squandering a chance to ease hostilities. "Russia does not consider the American President's statements strong." The lack of warning has been reported only rarely during the conflict and Ukrainian officials have previously suggested the Russian military's use of hard-to-detect missiles or potential technical issues could be to blame. Six people were killed and dozens more wounded in Kyiv on Wednesday, the authorities said, while significant damage to energy facilities and equipment knocked out power to swathes of the city. Power plants came under ballistic-missile attack in the eastern Kharkiv region, while Zhytomyr in the northwest, Sumy in the northeast and Chernigiv in the north were also hit. Russia has previously targeted Ukraine's power stations and heating infrastructure, crippling supplies before winter, when temperatures can plummet to as low as -20C. Two people were killed in the central Dnipropetrovsk region and a further person in Zaporizhzhia in the southeast, the authorities said. Six others were killed in a drone strike at a wholesaler in the western city of Lutsk, the interior ministry said.

## Rahul Gandhi Slams Modi Government Over Detention of Ankita's Parents



Congress leader Rahul Gandhi on Thursday attacked the Modi government over the detention of the parents of Ankita Bhandari, who was murdered in Uttarakhand in 2022, saying the hallmark of this regime is to silence the voices of the victims and remove those who ask questions.Parents of the 19-year-old Ankita Bhandari were released early Thursday, hours after being detained while protesting near India Gate against Dushyant Kumar Gautam's appointment as Sikkim governor.

While being detained, her father issued a 24-hour ultimatum to the Centre to cancel Gautam's appointment. In a post in Hindi on X, Gandhi said, "4 AM in the morning. While the world was asleep, Ankita Bhandari's parents were taken into custody. Their crime? They were sitting quietly at India Gate - with burdened shoulders, without any commotion, and simply demanding that Dushyant Gautam should not be made the Governor of Sikkim until the CBI investigation is complete."

"Yesterday, Priyanka and I met these parents. Even before the results of that investigation came in, the appointment was rushed, and the parents asking questions were picked up in the dead of night," Gandhi said. "This is the hallmark of this government: silence the voices of the victims, remove those who ask questions," the Leader of Opposition in the Lok Sabha said. But the fight for justice will neither be silenced nor stopped, Gandhi asserted.

The Congress stands with Ankita Bhandari's family, and will continue to stand with them until they get justice, he asserted using the hashtag 'Justice For Ankita Bhandari'. According to sources, her parents were released around 5 am. Ankita's father threatened to launch a nationwide agitation if the government did not accept their demand. Her family has been alleging that Gautam played a key role in Ankita's death.

"We give a 24-hour ultimatum to the government for the cancellation of Dushyant's appointment. Nationwide protests will be launched if the government does not accept our demand," Ankita's father told PTI Videos. Apart from the parents, several Congress leaders, including the party's media and publicity department head Pawan Khera, party MP Imran Pratapgarhi, social media department head Supriya Shrinate and Indian Youth Congress chief Uday Bhanu Chib, were also detained and later released. The parents have been demanding that Gautam's appointment as Sikkim governor be put on hold until the ongoing CBI investigation into the case is complete. Ankita, who worked as a receptionist at the Vanantra Resort in Rishikesh, was killed on September 18, 2022. Her body was recovered from the Chilla canal four days later. Resort owner Pulkit Arya, son of former BJP leader Vinod Arya, and two accomplices have been convicted in the case and sentenced to life imprisonment. The case hogged the political spotlight over allegations that an unidentified VIP was linked to the crime.

## UK Diaspora Groups Stage 'Emergency Protest' in Solidarity with Delhi Protests




London: A section of diaspora groups in the UK organised an "Emergency Protest" outside the High Commission of India in London in solidarity with the protests in New Delhi. Convened by the South Asia Solidarity Group, Cambridge South Asian Forum Against Hindutva, Indian Workers' Association and SOAS Ambedkar Society, among other groups, the protest on Tuesday evening attracted a large student gathering, with participants expressing solidarity with the "Jantar Mantar 2.0 protests" and the struggle in India to defend the right to vote and the right to protest.

The gathering was called to "amplify" the demands of the Cockroach Janata Party (CJP), including the demand for the removal of Chief Election Commissioner (CEC) Gyanesh Kumar and the scrapping of the Special Intensive Revision (SIR) of electoral rolls in India. "This is not just about one corrupt official, it is a mass uprising," said Mukti Shah of the South Asia Solidarity Group. "For us in Britain, it is especially important because this regime is a key player in the global far-right, which is increasingly active in this country."

Student group leaders addressed the gathering, calling on members to organise in solidarity with the protesters in India. Protesters held placards targeting the CEC and condemning what they described as "police brutality and sexual violence against protesters, journalists and lawyers". The protest was part of a wider show of solidarity, with the Students' Federation of India (SFI) UK also organising gatherings in Cardiff, Leeds and Edinburgh during the week.

Protests have intensified in New Delhi, with the CJP, student groups and opposition parties demanding electoral reforms and the resignation of CEC Kumar over alleged irregularities in the revision of electoral rolls across the country under the SIR exercise, which began last year. The Election Commission maintains that the exercise is intended to update electoral rolls by identifying deceased, duplicate, shifted and otherwise ineligible entries. The agitation has also brought restrictions on public demonstrations into focus. The CJP – a youth-led movement that began as a satirical social media initiative and has since evolved into a pressure group mobilising protests over political and public issues – had called for a protest at central Delhi's Jantar Mantar on October 10. But Delhi Police barricaded roads leading to the site and detained hundreds of people attempting to reach the protest venue. On October 11, the Delhi Police designated Ramlila Maidan, Burari Ground and CBD Ground as venues for protests in the city, following which Jantar Mantar, a prominent protest site, was denotified as a designated venue for demonstrations. The CJP has opposed the move, arguing that relocating demonstrations away from central Delhi would reduce the visibility of public dissent. The confrontation escalated on Tuesday when CJP leaders Ashutosh Ranka, Saurav Das and Ajinkya Shinde allegedly breached barricades and entered Jantar Mantar without authorisation, raising slogans demanding Kumar's resignation and erecting a national flag, according to the police. The three were arrested. On Wednesday, Das and Ranka were sent to five days' judicial custody and lodged in Tihar Jail for allegedly trespassing, violating prohibitory orders and breaching peace bonds, among other charges. Shinde was released after being bound down to maintain peace and good behaviour for six months, police said. Congress leader Rahul Gandhi criticised the action, saying that waving the national flag during a peaceful protest was not a crime and asserting that Jantar Mantar belonged to the people of India.

## Keemo Paul's Five-Wicket Haul Hands India Defeat in 4th T20I

HYDERABAD: Shai Hope led from the front with an unbeaten 102 to guide the West Indies to a series-levelling 24-run win over India in the fourth T20 international on Wednesday. West Indies posted 247-3 in Hyderabad, powered by skipper Hope's blistering 50-ball knock and his unbroken 91-run stand with Sherfane Rutherford, who finished on 49 not out. Keemo Paul then led the bowling charge with figures of 5-41 to bowl out India for 223 as West Indies bounced back to level the five-match series at 2-2, setting up a decider on Sunday in Bengaluru. Also Read - Mumbai Indians Clinch WPL 2025 Titl

"I think all the guys, we back our skills and we feel we could beat any team on our day," said Paul. "So it's just about staying calm and believing in ourselves and I think we're doing that really well." Hope struck his third T20 international hundred -- the most by any West Indian batter -- and his second of the series. West Indies started briskly before they lost Jewel Andrew for 21, but Shimron Hetmyer, who hit 33 off 12 balls, gave Hope company in another quick partnership.

Pace bowler Prince Yadav had Hetmyer caught and bowled but West Indies were never short of power as Rovman Powell contributed 24 off 17 balls. Hope kept up the onslaught in tandem with Rutherford and brought up his century with the final ball of the innings after hitting Nitish Kumar Reddy for successive sixes. "We were unfortunate we couldn't execute our plans in bowling and that's where we fell a bit short," said India skipper Shreyas Iyer.

# జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ సమస్యల్ని తగ్గించే అల్లం మిఠాయి చిట్కా

సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు, జ్వరంతో చాలా మంది బాధపడుతున్నారు. వర్షాకాలంలో తేమ వాతావరణం కారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్నాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు అల్లం క్యాండీ మంచి ఆప్షన్ అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ఎక్కువైపోయాయి. చాలా మంది దగ్గు, జలుబు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. వాతావరణంలో తేమ ఉన్నప్పుడల్లా, సీజనల్ జ్వరం లేదా వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతాయి. వర్షాకాలంలో తేమ వాతావరణం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇన్ఫెక్షన్ కేసులు వేగంగా వ్యాపిస్తున్నాయి. చాలా మంది జలుబు, దగ్గు వంటి సమస్యలకు ఇంటి నివారణలు ఉపయోగిస్తారు. అలాంటి ఇంటి చిట్కాల్లో అల్లం ఒకటి. అల్లం రసాన్ని తీసుకుంటే జలుబు, దగ్గు సమస్యల నుంచి రిలీఫ్ లభిస్తుంది. కానీ అల్లం రుచి చాలా మందికి నచ్చదు. ఇలాంటి వారికి అల్లం మిఠాయి చిట్కా బాగా పనిచేస్తుంది. ఇది తినడానికి రుచిగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అల్లం క్యాండీ రెసిపీని హెబ్బర్స్ కిచెన్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో షేర్ చేశారు. ఇంట్లోనే అల్లం మిఠాయి ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.

అల్లం మిఠాయికి కావాల్సిన పదార్థాలు

అల్లం - 200 గ్రాములు, బెల్లం - 300 గ్రాములు, పసుపు - చిటికెడు

ఉప్పు - రుచికి తగినంత, పూత కోసం - కాస్త కొబ్బరి చక్కెర పొడి

తయారీ విధానం

అల్లం క్యాండీ కోసం ముందుగా అల్లం తొక్క తీసి బాగా కడగండి. ఆ తర్వాత అల్లాన్ని తురుముకోవాలి. అల్లం అంతా తురిమిన తర్వాత.. దానికి బెల్లం యాడ్ చేయండి. ఇప్పుడు అల్లం, బెల్లాన్ని కలిపి మిక్సీలో రుబ్బుకోవాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని ఉడికించాలి. ఇందుకోసం ఒక పాన్ తీసుకుని గ్యాస్ మీద ఉంచండి. పాన్ వేడిగా ఉన్నప్పుడు ఈ మిశ్రమాన్ని జోడించండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని బాగా కలుపుతూ రెండు నుంచి మూడు నిమిషాలు ఉడికించాలి. ఆ తర్వాత కొంచెం ఉప్పు, పసుపు వేసి 3-4 నిమిషాలు ఉడికించాలి. మిశ్రమాన్ని బాగా కలపండి. అది చేతికి అంటుకుంటే మిశ్రమం ఉడికిందని అర్థం ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఒక ప్లేటులోకి తీసుకోండి. ఆ తర్వాత చల్లారనివ్వండి. చల్లారని తర్వాత మీకు నచ్చిన ఆకారంలో చిన్న చిన్న క్యాండీలు చేసుకోవచ్చు. మీరు కావాలనుంటే పై కోటింగ్ కోసం కొబ్బరి పొడి, చక్కర కలిపి వాడుకోవచ్చు. ఈ రెండింటిని కలిపి.. క్యాండీపై పూత అప్లై చేసుకోవచ్చు. చివరగా గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి.

అల్లం క్యాండీతో చేసే మేలు : అల్లం యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది వైరస్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల బారి నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఈ క్యాండీని రోజూ తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు సమస్యలు నయం అవుతాయి. వర్షాకాలంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది. అయితే, అల్లం, బెల్లం కలిపిన



క్యాండీ తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ పవర్ మెరుగుపడుతుంది. దీంతో, వ్యాధుల్ని తట్టుకునే శక్తి వస్తుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది : వర్షాకాలంలో జీర్ణ సమస్యలు తరచుగా ఇబ్బంది పెడతాయి. అలాంటి పరిస్థితుల్లో అల్లం క్యాండీ మేలు చేస్తుంది. అల్లం క్యాండీ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ప్రతి రోజూ మీ ఆహారంలో దీనిని తీసుకోవడం వల్ల అపానవాయువు, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. అంతేకాకుండా జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది మంచి ఆప్షన్ అంటున్నారు నిపుణులు.

ఇతర ప్రయోజనాలు : డయాబెటిస్ రోగులకు కూడా అల్లం క్యాండీ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లంలో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. డయాబెటిస్‌కు సంబంధించిన ఇతర సమస్యల్ని నిర్వహించడంలో మేలు చేస్తుంది.

అల్లంలో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఆర్థరైటిస్ నొప్పి, వాపు నుంచి ఉపశమనం కలిగించడంలో సాయపడుతుంది. ఇది కండరాల నొప్పి నుంచి రిలీఫ్ కూడా అందిస్తుంది. వాత, కఫ దోషాల వల్ల తలెత్తే సమస్యల్ని తొలగించడంలో అల్లం ప్రభావవంతంగా ఉంటుంది. చివరగా అల్లం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడేవారు నిపుణుడ్ని సంప్రదించి తీసుకోవడం మంచిది.

# ఉదయం నిద్ర లేవగానే మీకు బాడీ పెయిన్స్ ఎందుకు వస్తాయో తెలుసా?





చాలా మందికి ఉదయం నిద్రలేచిన తర్వాత శరీరంలో నొప్పులు ఉన్నట్టు అనిపిస్తుంది. కొంతమందికి మెడ నొప్పి ఉంటే.. మరికొందరికి నడుము నొప్పి. ఇంకొందరు కాళ్ల నొప్పులు అని చెబుతుంటారు. మొదట్లో ఈ నొప్పి తక్కువగా ఉంటుంది. కానీ రోజురోజుకూ ఈ నొప్పి భరించలేనిదిగా మారుతుంది. ఈ నొప్పి వెనుక జీవనశైలికి సంబంధించిన అనేక కారణాలు ఉండవచ్చు. అంతేకాకుండా కొన్ని వ్యాధులు ఉన్నా.. ఉదయం నిద్రలేవగానే శరీరంలో నొప్పులు అనిపిస్తాయి. అసలు ఉదయం లేవగానే బాడీ పెయిన్స్ ఎందుకొస్తాయో తెలుసుకుందాం. ఉదయంతో కొత్త రోజు ప్రారంభమవుతుంది. మంచి నిద్ర తర్వాత.. ప్రతి ఒక్కరూ రోజును ఉత్సాహంగా ప్రారంభించాలని కోరుకుంటారు. అయితే, రాత్రి తగినంత నిద్రపోయిన తర్వాత కూడా.. ఉదయం లేచిన వెంటనే బాడీ పెయిన్స్ వస్తున్నాయని కొందరు కంప్లైంట్ చేస్తుంటారు. మీరు మేల్కొన్నప్పుడు కూడా బాడీ పెయిన్స్ వస్తే ఇందుకు అనేక కారణాలు ఉండవచ్చు. ఇంకొందరు ఉదయం నిద్రలేచినప్పుడు కండరాలు బిగుసుకుపోవడంతో బాధపడుతుంటారు. జీవనశైలిలో మార్పులు, చెడు ఆహారపు అలవాట్లు ఇందుకు కారణమని చాలా మంది అనుకోవచ్చు. అయితే, వేరే కారణాలుయన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఉదయం లేచిన వెంటనే బాడీ పెయిన్స్ ఎందుకు వస్తున్నాయో తెలుసుకోవాలి. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

తప్పుగా నిద్రించే భంగిమలు శరీరంలో చాలా నొప్పి, తిమ్మిరిని కలిగిస్తాయి. కడుపుని వెల్లకిలా ఉంచి పడుకోవడం మంచి పద్ధతి కాదు. నిపుణుల ప్రకారం ఇది ఆరోగ్యానికి చెడ్డ భంగిమ. వెన్నెముకకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఈ పొజిషన్‌లో పడుకుంటూ.. రాత్రి నిద్రవేళలో శ్వాస తీసుకోవడానికి తలను ఒక వైపుకు తిప్పితే అనేక ఇబ్బందులు వస్తాయి. రాత్రంతా మీ మెడను వంచి ఉంచడం వల్ల కండరాల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో, మెడ నొప్పి వస్తుంది. శరీరంలో వాపు నొప్పికి కారణమవుతుంది. రోగనిరోధక వ్యవస్థ శోథ కణాలతో పాటు సైటోకిన్‌లను విడుదల చేస్తుంది. ఇవి బ్యాక్టీరియా, ఇతర ఇన్వాసివ్ ఏజెంట్‌లను బంధించడానికి లేదా గాయపడిన కణజాలాన్ని నయం చేయడానికి పనిచేస్తాయి. ఇలా పనిచేసే సమయంలో ప్రతిచర్యను ప్రారంభిస్తాయి. ఇది నొప్పి, వాపు, గాయాలు లేదా ఎరుపును కలిగిస్తుంది. శరీరంలో ఇన్ఫ్లమేషన్ స్థాయిలు పెరగడం మంచిది కాదు. అందుకే ఆరోగ్యకరమైన ఆహారంలో శరీరంలో మంటను తగ్గించుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

తక్కువ నాణ్యత గల పరుపు మీద పడుకోవడం కూడా బాడీ పెయిన్స్‌కి ప్రధాన కారణాలలో ఒకటి. పరుపు ఎగుడు దిగుడుగా ఉంటే శరీరంపై ఒత్తిడిని కలిగిస్తుంది. అంతేకాకుండా గుంతలు గుంతలుగా ఉండటం వల్ల నొప్పులు వస్తాయి. నాణ్యత లేని పరుపు వల్ల బాడీ పెయిన్స్ వస్తాయని అనేక నివేదికలు చెబుతున్నాయి. అంతేకాకుండా దుమ్ము పేరుకుపోయిన పరుపుల మీద పడుకోవడం వల్ల అలెర్జీ సమస్యలు వస్తాయి. ఎక్కువ కాలం పరుపు మీద పడుకున్నా ఈ సమస్యలు వస్తాయి. అందుకే పరుపును ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. మీ పరుపు సరిగ్గా లేకపోతే దాన్ని మార్చే టైమ్ ఆసన్నమైందని గుర్తించుకోండి.

ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఎక్కువగా నిద్ర లేవగానే బాడీ పెయిన్స్ సమస్యలతో బాధపడతారు. అదనపు శరీర బరువు వల్ల మీరు ఉదయం నిద్ర లేచినప్పుడు నొప్పులకు కారణమవుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న శరీరం వల్ల వీపు, మెడపై అదనపు ఒత్తిడి కలుగుతుంది. దీనివల్ల నొప్పులు వస్తాయి. బరువు తగ్గడానికి.. సమతుల్య ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. జీవనశైలిలో ఒకేసారి పెద్ద మార్పులు చేయడం కంటే నెమ్మదిగా, స్థిరంగా బరువు తగ్గడం సాధారణంగా ఉత్తమం.

ఉదయం నొప్పితో మేల్కొనడం ఇతర వైద్య పరిస్థితులకు సంకేతం కావచ్చు. అవేంటంటే..

వైరల్ ఇన్ఫెక్షన్, ఒత్తిడి, ఆందోళన, రక్తహీనత, విటమిన్ డి లోపం, న్యుమోనియా అలసట, లైమ్ వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్

నిద్రలేవగానే బాడీ పెయిన్స్ ఉంటే ఏం చేయాలి?

మృదువైన పరుపులు, దిండ్లు మెడ, వెన్నెముకకు మద్దతు ఇవ్వవు. అందుకే వాటిపై పడుకోవడం మానుకోండి. నిద్ర స్థితిని మార్చుకోండి. సరైన భంగిమలో నిద్రపోండి. ఎడమ వైపు పడుకోనేలా ట్రై చేయండి. ఉదయం నిద్ర లేవగానే మంచం మీదే శరీరాన్ని సాగదీసే స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి. నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి గోరు వెచ్చని నీరుతో స్నానం చేయండి. విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోండి లేదా కొన్ని నిమిషాలు ఎండలో కూర్చోండి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. యోగా, వాకింగ్, ధ్యానం వంటి సులభమైన వ్యాయామాలు భాగం చేసుకోండి.



# గెలుపే లక్ష్యం జనసైనికులు, టీడీపీ శ్రేణులు క్రమశిక్షణతోటీ ఉండి విజయం సాధించాలి

## రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్థానిక ఎన్నికల్లో విజయం సాదించాలి అనే ఉద్దేశ్యం తో రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాలకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ సమన్వయ కర్తలు, నిర్వాహక దళ్ సభ్యులు, సహాయక టీమ్ సభ్యుల సమావేశం కాకినాడ రూరల్ వలసపాకల లో గల జనసేన పార్టీ కార్యాలయం లో సమన్వయ కర్తల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు .రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల భారీ మెజారిటీయే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపునిచ్చారు.గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కూటమి ముఖ్యనేతలు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.క్షేత్రస్థాయిలో జనసైనికులు, టీడీపీ కార్యకర్తలు అత్యంత క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే స్థానిక ఎన్నికల్లో వారికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సీట్లు కేటాయిస్తున్నామని వెల్లడించారు.రాష్ట్రాల నుంచి అసాంఘిక శక్తులను రప్పించే కుట్రలు చేస్తున్నారు. అలాంటి అరాచకాలను కూటమి శ్రేణులు ఎంతమాత్రం సహించవని,మా బాధ్యతలకు ఎవరు ఆటంకం కలిగించినా ఉపేక్షించేది లేదు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సమన్వయ కర్తలు యనమల కృష్ణుడు , భార్లంపూడి క్రాంతి , సుంకర కృష్ణ వేణి , డాక్టర్ బుర్రా దివ్య రాజ్ , నిర్వాహక దళ్ సభ్యులు, సహాయక టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ శ్రీ దుర్గాదేవి సన్నిధిలో భక్తిపారవశ్యం: వైభవంగా సామూహిక కుంకుమార్చనలు



కాకినాడ సిటీ అక్టోబర్ 15 జి ఎస్ బి వార్త : స్థానిక 41వ వార్డు గాంధీనగర్‌లోని శ్రీ జగన్మాత దుర్గాదేవి ఆలయ ప్రాంగణం శరన్నవరాత్రి మహోత్సవాల వేళ దివ్య ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దేవీ నవరాత్రులలో భాగంగా శుక్రవారం నాడు ఆలయ ప్రాంగణం భక్తిప్రపత్తులతో పరవశించింది. సుమంగళీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జగజ్జననిని స్తుతిస్తూ అత్యంత నిష్ఠతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వేద పండితుల దివ్య మంత్రోచ్ఛారణలు, లలితా సహస్రనామ పారాయణాల నడుమ అమ్మవారికి సమర్పించిన కుంకుమార్చనలతో ఆలయం ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లింది. ఈ మహత్కార్యానికి అవసరమైన సమస్త పూజాద్రవ్యాలను శ్రీ కూనపరెడ్డి శంకర నారాయణ, దేవి దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించి, శాస్త్రోక్తంగా పూజా క్రతువును జరిపించారు. లోకక్షేమం, సమస్త మానవాళి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు మరియు సకల సౌభాగ్యాలు సిద్ధించాలనే సత్సంకల్పంతో ఈ పూజలు నిర్వహించినట్లు దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ దాత, మాజీ కౌన్సిలర్ శ్రీ దండు మహంతి లక్ష్మణరావు, శ్రీ కూనపరెడ్డి శంకర నారాయణ మాట్లాడుతూ.. భక్తుల సంకల్ప బలం, స్థానికుల అకుంఠిత దీక్ష ఫలితంగా 1987లో నాటి ఎమ్మెల్యే శ్రీ మల్లాది స్వామి దంపతుల అమృతహస్తాలతో ఈ దివ్య క్షేత్రానికి శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. 1989లో పూర్తయిన నాటి నుంచి నేటి వరకు భక్తజనుల సహకారంతో ఈ దేవాలయం నిత్య పూజలతో, దైవిక తేజస్సుతో విరాజిల్లుతోందని కొనియాడారు. శనివారం నాడు జగన్మాత భక్తులకు జ్ఞానప్రదాయిని, విద్యాధిదేవత అయిన శ్రీ సరస్వతీ దేవి దివ్యాలంకారంలో దర్శనమివ్వనున్నారు. అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొని, విశేష తీర్థప్రసాదాలను స్వీకరించి తరించాలని ఆలయ నిర్వాహకులు భక్తులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా, సాయంత్రం వేళ మన సనాతన సంస్కృతికి ప్రతీకగా భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తేందుకు ప్రత్యేక 'తోలుబొమ్మలాట' సాంస్కృతిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పావన కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీ శేషు పంతులు, ప్రముఖులు నాగేంద్ర కుమార్, చిలకలపూడి ఈశ్వరరావు, రాజు, నాగేశ్వరరావు తదితరులతో పాటు అశేష భక్తజనం పాల్గొని జగజ్జనని కృపాకటాక్షాలను పొందారు.

# వైసీపీ మేయర్ అభ్యర్థుల ప్రకటన

విశాఖ వైసీపీ మేయర్ అభ్యర్థిగా వరుదు కల్యాణి

విజయనగరం వైసీపీ మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి

ఏలూరు వైసీపీ మేయర్ అభ్యర్థిగా గంటా మోహన్‌రావు

మచిలీపట్నం వైసీపీ మేయర్ అభ్యర్థిగా లంకా జ్యోతి

విజయవాడ వైసీపీ మేయర్ అభ్యర్థిగా రాయని భాగ్యలక్ష్మి

ఒంగోలు వైసీపీ మేయర్ అభ్యర్థిగా కుప్పం ప్రసాద్

నెల్లూరు వైసీపీ మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్

కడప వైసీపీ మేయర్ అభ్యర్థిగా బండి దీప్తిరెడ్డి

కర్నూలు వైసీపీ మేయర్ అభ్యర్థిగా ఎం.సుశీల

**గొడవ జరిగితే కాని బయట పడవు**
**అస్సలు ఎవరి మనసులో ఏముందో...**
**చూడటానికి ఏముంది అందరూ**
**నవ్వుతూ పలకరించే వాళ్ళే అవసరం**
**ఒకరిది అయితే అవకాశం ఇంకొకరిది ఆ**
**కోపంలోనే మనిషి అసలు వ్యక్తిత్వం**
**బయట పడుతుంది. కోపంలోనే**
**మనసులో ఉన్న నిజమైన భావాలు**
**బయట పడతాయి.**

